790) లలిత

ప॥ నిత్య సుఖానంద మిదె నీ దాస్యము। సత్యము లేని సుఖాలు చాలు జాలునయ్య॥

చ॥ కన్ను చూపుల సుఖము నీ చక్కని రూపె। యెన్నగ వీనుల సుఖమిదె నీపేరు।
పన్ని నాలుక సుఖము పాదపు నీ తులసి। వున్న సుఖముల తెరువాడ బడమయ్యా॥

చ॥ తనువు తోడి సుఖము తగు నీ కైంకర్యము। మనసులో సుఖము నీ మంచి ధ్యానము।
పనివి నీ యూర్పు సుఖము పాదపద్మము వాసన। యెనయని పెర సుఖమేమి సేసేనయ్యా॥

చ॥ పుట్టుగుకెల్ల సుఖము పొల్లులేని నీ భక్తి। తొట్టి కాళ్ళ సుఖము పాతుర లాడుట।

******************************************************************************



జట్టి శ్రీవేంకటేశ మాచనవోలి చెన్నుడవై। వొట్టుకొని మమ్మేలితివోహో మేలయ్యా॥